# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 70 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 06 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4




క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే

## సీఎం కప్

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

4





ఆదిలాబాద్ టూ జనగామ

# టైగర్.. లాంగ్ మార్చ్

## జనగామ జిల్లాలో పెద్దపులి సంచారం నిజమే..

జనగామ జిల్లాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. పులి సంచారంపై రెండు, మూడు రోజులుగా వస్తున్న వార్తలకు అటవి శాఖ అధికారులు ఓ క్లారిటీ ఇచ్చారు. గురువారం లింగాలఘణపురం మండలం కుందారం శివారులో పులి పాదముద్రలను గుర్తించి.. జనగామ జిల్లాలో పెద్ద పులి సంచారం నిజమేనని నిర్ధారించారు. ప్రజలు అమప్రత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు లింగాలఘణపురం మండలంతో పాటు రఘునాథపల్లి మండలాలను అలర్ట్ చేశారు. రఘునాథపల్లిలోని బానాజీపేట, నిడిగొండ, నారాయణపురం తదితర గ్రామాల్లో దండోర వేయించారు. ఎవరికైనా పులి లేదా ఏదైనా అనుమానిత జంతువులు కనిపిస్తే డయల్ 100కు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

- నిర్ధారించిన అటవి శాఖ
- కుందారంలో పులి పాదముద్రలు
- రఘునాథపల్లి మండలం వైపు అడుగులు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు
- రైతులు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్ల వద్దని సూచన

2



బీఆర్ఎస్ అభ్యర్థులను

## గెలిపించాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- జనగామలోని 13, 17వ వార్డు ముమ్మర ప్రచారం

3లో



మీ ఓటు మా కాంగ్రెస్

## వేయాలి

- ఓటర్లను అభ్యర్థించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- తొర్రూరులో అత్తాకోడళ్ల ప్రచారం

3లో



## ఆదిలాబాద్ టూ జనగామ

# టైగర్.. లాంగ్ మార్చ్



## జనగామ జిల్లాలో పెద్దపులి సంచారం నిజమే..

జనగామ జిల్లాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. పులి సంచారంపై రెండు, మూడు రోజులుగా వస్తున్న వార్తలకు అటవి శాఖ అధికారులు ఓ క్లారిటీ ఇచ్చారు. గురువారం లింగాలఘణపురం మండలం కుందారం శివారులో పులి పాదముద్రలను గుర్తించి.. జనగామ జిల్లాలో పెద్ద పులి సంచారం నిజమేనని నిర్ధారించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు లింగాలఘణపురం మండలంతో పాటు రఘునాథపల్లి మండలాలను అలర్ట్ చేశారు. రఘునాథపల్లిలోని బానాజీపేట, నిడిగొండ, నారాయణపురం తదితర గ్రామాల్లో దండోర వేయించారు. ఎవరికైనా పులి లేదా ఏదైనా అనుమానిత జంతువులు కనిపిస్తే డయల్ 100కు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

*- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా*

- నిర్ధారించిన అటవి శాఖ
- కుందారంలో పులి పాదముద్రలు
- రఘునాథపల్లి మండలం వైపు అడుగులు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు
- రైతులు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్ల వద్దని సూచన

2

### మహారాష్ట్ర నుంచి పయనం షురూ...

మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన పెద్ద పులి లాంగ్ జర్నీ చేస్తూ అందరినీ ఆందోళనకు గురిచేస్తుంది. ఆదిలాబాద్ జిల్లా మీదుగా దాదాపు నెల రోజుల కింద బయలుదేరిన పులి.. నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి జిల్లాలను దాటుకుంటూ జనగామ జిల్లాలోకి ప్రవేశించినట్టు తెలస్తోంది. కొన్ని రోజుల కింద సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ ప్రాంతంలో కనిపించిన పులి సంచారం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.. నాలుగు రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో పులి ఆనవాళ్లను గుర్తించారు. ఆ మండలంలోని అనంతారంలో ఒక లేగదూడను చంపేసింది. ఇరవై రోజుల్లో ఈ పులి పలు లేగదూడలు, ఆవులను చంపింది.





### స్పెషల్ ఆపరేషన్..

జిల్లాలో సంచరిస్తున్న పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పులి నిశాచర జీవి అని.. అది ఉయదం పూట విశ్రాంతి తీసుకుని సాయంత్రం చీకటి పడిన తర్వాత తన వేటను ప్రారంభిస్తుందని అధికారులు చెబుతున్నారు. రైతులు ఎవరు కూడా తమ మేకలు, గొర్రెలు, పశువులను బావుల వద్ద, అటవీ ప్రాంతాల్లో ఉంచరాదని సూచించారు. పులిని పట్టుకునేందుకు ఇప్పటికే పలు చోట్ల బోన్లను ఏర్పాటు చేశారు. ఉదయం డ్రోన్ కెమెరాల సాయంతో పులి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.





### పులి సంచారం నిజమే..

జనగామ జిల్లాలో పులి సంచారం నిజమే. లింగాలఘణపురం మండలం కుందారం, దేవరుప్పల మండలం సీతరంపురం శివారులో పులి పాదముద్రలు గుర్తించాం. దాని పయనం రఘునాథపల్లి మండలం వైపుగా ఉన్నట్టు తెలుస్తోంది. రఘునాథపల్లిలోని బానాజీపేట, నిడిగొండ, నారాయణపురం గ్రామ ప్రజలు అలర్ట్ గా ఉండాలి. ఇక రైతులు పొలాల వద్ద అడవి పందులు, ఇతర ప్రాణుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులు, కరెంట్ తీగలు వెంటనే తొలగించాలి. వాటి వల్ల పులికి ఏమైనా ప్రమాదం జరిగితే వారిపై కేసులు నమోదు చేయాల్సి వస్తుంది.

*- రావుల కొండల్ రెడ్డి, ఎఫ్ఆర్వో*



# 5వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం

**స్వతంత్ర అభ్యర్థి మిద్దెపాక భాస్కర్**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని 5వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా తాను పనిచేస్తానని స్వతంత్ర అభ్యర్థి మిద్దెపాక భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన గీతానగర్, వికాస నగర్, పడవ హాస్టల్, కోర్ట్ ఎదురుగా ఉన్న 5వ వార్డులో గడప గడపకు తిరుగుతూ ఆపిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలిలని కోరారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి.. 'నాయకుడిలా కాదు.. మీ సేవకుడిలా..' పని చేస్తా హీమీ ఇచ్చారు. కార్యక్రమంలో చింతకుంట్ల శ్రీనివాస్, ఎండి అయోబ్, లింగాల అనిల్, దూసరి సంపత్, బిర్రు శివ, నిడికొండ మహేష్, బోబాల రాజు, కాసాని విజయ్, మేడిపల్లి కార్తీక్, బిర్రు శ్రీధర్, వాడగం రాజు, వంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

■ **గడపగడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తొర్రూరు, మన చౌరాస్తా : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ప్రచారంతో దూసుకెళ్తున్నారు. అన్ని వార్డుల్లో కలియ తిరుగుతూ పాదయాత్ర చేపడుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరిని కలిసి ఓటేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మున్సిపాలిటీ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రచారంలో తెలిపారు.



# జనగామ పట్టణాభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

■ **ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 13, 17వ మున్సిపల్ వార్డుల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న ప్రణాళికలను కూడా ఆయన ప్రస్తావించారు. జనగామ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించండి

■ **కాంగ్రెస్ నేత నాగపురి కిరణ్ కుమార్ గౌడ్**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ పరిపాలనా వ్యవస్థను పది సంవత్సరాలుగా భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్ పార్టీని ఈ మున్సిపల్ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఎం అభ్యర్థి బూడిది జ్యోతి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మూడోవాడ నుంచి ఎన్నికైన కౌన్సిలర్ వార్డు సమస్యలు పట్టించుకోలేదని, ఫలితంగా ఈ వార్డులో తీవ్రమైన సమస్యలు నెలకొన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు విడుదల చేసిందన్నారు. జనగామ పట్టణానికి రూ.18 కోట్ల వస్తే అందులో సుమారు కోటి 70 లక్షల రూపాయల వరకు మూడోవాడు కేటాయించారని, భవిష్యత్తులో ఈ వార్డు అభివృద్ధి కోసం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మరింత కృషి చేస్తామన్నారు. వార్డులోని సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న బూడిది జ్యోతి గోపిని గెలిపించి ప్రశ్నించే గొంతుగా ఉండే వారిని మునిసిపాలిటీకి పంపించాలన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ గ్రంథాలయ చైర్మన్ కసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిమ్మతి మహేందర్ రెడ్డి, కాయిదాపురం మహేందర్ రెడ్డి, బచ్చన్నపేట కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, భూక్య కోటా నాయక్, దామోదర్ రెడ్డి, మచ్చ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, ఎండి షబానా, సీపీఎం నాయకులు తూటి దేవదానం, పల్లెర్ల లలిత, గుండె మల్లేష్, ఆడెపు రాంమల్లయ్య, బూడిద రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# గులాబీ శ్రేణుల ప్రచార హోరు

**పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**తొర్రూరు, మన చౌరాస్తా :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉష దంపతులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవింధంగా పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ.. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక రాష్ట్రం పదేళ్లు వెనక్కు వెళ్లిందని విమర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే సీఎం కప్

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు సీఎం కప్‌లో భాగం స్టేషన్‌ఘన్‌పూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను గురువారం కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలలో రాణించాలనే ఉద్దేశంతోనే.. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని... క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. మంచి ఆహారాన్ని తీసుకుంటూ.. ఫిజికల్ గా ఫిట్ గా ఉండాలని.. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే.. స్పోర్ట్స్ కోట ద్వారా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలతో సెటిల్ అయ్యే అవకాశాలు ఉంటాయాన్నారు. సీఎం కప్‌లో భాగంగా నిర్వహించిన కబడ్డీ, వాలిబాల్, ఖో ఖో, అథ్లెటిక్స్, చెస్ తదితర పోటిల్లో గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిల్లో జరిగే పోటిల్లో తమ ప్రతిభ ని చూపనున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్య శాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నియోజకవర్గ స్థాయిలోని అన్ని పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.




# సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మేల్ పాఠశాల ఆవరణలో గురువారం సీ ఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, ఎల్కతుర్తి సర్పంచ్ ఎం. లావణ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టీ. రమేష్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యంపిడిఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నుంచి ఒలింపిక్స్ క్రీడలకు ప్రతినిధ్యం పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. బాలికల వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన బావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను సీఐ టీ. రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ విజయ్ కుమార్, సీఐ టీ. రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, నోడల్ ఆఫీసర్ రమణారెడ్డి, పీఈటీలు సుధాకర్, రాముడు, వివిధ పాఠశాలల పీఈటీ ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పబ్బు రాజు గౌడ్, మర్రి రవికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్, కొత్తపల్లి హైవేను పరిశీలించిన ఆఫీసర్లు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి నుంచి హుస్నాబాద్ వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనుల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రమాదాల నివారణకు సంబంధించి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముల్కనూర్-కొత్తపల్లి హైవే రోడ్డు ప్రాంతాన్ని నేషనల్ హైవే సభ్యులు, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై ఎం. రాజు కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. రహదారి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనుల వల్ల రహదారి పై గోతులు, సరిగా లేని మలుపులు, హెచ్చరిక బోర్డుల కొరత, రాత్రివేళ సరైన లైటింగ్ లేకపోవడం వంటి అంశాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వెంటనే తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత కాంట్రాక్టర్లు, హైవే అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రధానంగా హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు అమర్చడం, రాత్రి సమయంలో తగిన వెలుతురు ఏర్పాటు చేయడం, అలాగే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనదారులు కూడా నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వేగ నియంత్రణ పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని పోలీసులు సూచించారు.ఈ తనిఖీలతో కనీసం రానున్న రోజుల్లో అయినా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, ప్రజల ప్రాణాలు కాపాడబడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# కలెక్టర్‌ను కలిసిన ఏటీసీ ఆఫీసర్లు

**జనగామ, మన చౌరాస్తా :** అడ్వాంటే టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ట్రైనింగ్ ఆఫీసర్ రామానందం గురువారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అడ్వాంటే టెక్నాలజీ సెంటర్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామానందం వెంట నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి, జూనియర్ అసిస్టెంట్ కనకయ్య ఉన్నారు.

# అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**జనగామ, మన చౌరాస్తా :** మాతా శిశు హాస్పటల్లో వర్కింగ్ నర్సింగ్ ఆఫీసర్ పెద్దపుండ్ర సందీప్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈ రోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న సందీప్ రెడ్డికి అమ్మ పౌండేషన్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్న వారికి ఒక పూట అన్నం పెట్టి ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, గుగులోత్ ప్రభాకర్ సిద్ధిరాల వెంకట్, సంపత్, ఎండి అఫ్రోజ్, ఎండి యాకూబ్, కొయ్యడ విశ్వ, అర్జున్ పాల్గొన్నారు.




## ఢిల్లీ ధర్నాలో మనోళ్లు..

ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు జనగామ టీఎస్ యూటీఎఫ్ నేతలు పెద్ద సంఖ్య తరలి వెళ్లారు. ఈ ధర్నాలో టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేశ్, రోజా తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**